

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం,13 జులై 2025

8 పేజీలు


## ఉప్పాడ చేనేత రంగం

# అభివృద్ధికి ముందడుగు

**- అధ్యయనానికి త్వరలో కేంద్ర సాంకేతిక కమిటీ పర్యటన - ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడి**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** దేశంలోనే ప్రసిద్ధిగాంచిన ఉప్పాడ చేనేత రంగాన్ని అభివృద్ధి చేసి చేనేత కార్మికుల జీవనోపాధిని మరింత మెరుగుపరిచేందుకు తాము చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నట్లు కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ఒకప్రకటనలో తెలిపారు. యు.కొత్తపల్లి మండలంలో ఉప్పాడతో పాటు అనేక గ్రామాల్లో చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులను ఆదుకునేందుకు నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం మంజూరు చేసి నిధులు మంజూరు చేయాలని గత కొన్ని నెలలుగా కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నామని తెలిపారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కూడా గతంలో కేంద్రానికి లేఖ రాసిందని గుర్తు చేశారు. ఈ పథకం అమలైతే రూ.15 కోట్లు నిధులు మంజూరు అవుతాయని, ఇందులో కేంద్ర ప్రభుత్వం వాటా 12కోట్లు కాగా మిగిలిన 3 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. ఈ నిధులతో ఉప్పాడలో చేనేత రంగాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా అభివృద్ధి చేయడంతో పాటు ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న సుమారు 700 మంది చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా కలుగుతున్నారు. నిధులుమంజూరుకోసం పలుమార్లు కేంద్ర టెక్స్ టైల్స్‌శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ను వ్యక్తిగతంగా కలిసి విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించిన కేంద్రం త్వరలో చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న వీవర్స్ సర్వీస్ సెంటర్, జోనల్ డైరెక్టర్ నేతృత్వంలో సాంకేతిక కమిటీని ఉప్పాడలో పర్యటించి నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. త్వరలోనే సాంకేతి కమిటీ ఉప్పాడ తదితర గ్రామాల్లో పర్యటించి వివరాలు సేకరిస్తుందని, కమిటీ నివేదిక ఆధారంగా కేంద్రం నిధులు విడుదల చేస్తుందని అందుకు తన వంతు ప్రయత్నాలు చేస్తానని ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

## మెరుగైన పాలన అందించేందుకు

## కూటమి ప్రభుత్వం కృషి

**- శాసనసభ్యులు వనమాడి కొండబాబు**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో పేద ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూ అభివృద్ధి పదంలో రాష్ట్ర ప్రభుత్వం పయనిస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనునిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నారని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.

స్థానిక 7వ డివిజన్ రేచర్లపేట నందు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రజల వద్దకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను తెలియజేస్తూ లోటుపాట్లను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ దీర్ఘకాలిక ప్రణాళికలతో అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు ముందుకు

- తరువాయి 2లో..

## ముఖ్యమంత్రికి ప్రజలే

## మా మొదటి ప్రాధాన్యత..

-రాష్ట్రాభివృద్ధికి కూటమి కృషి...
కాట్రావులపల్లిలో సుపరిపాలన
తొలి అడుగు కార్యక్రమం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట,మేజర్‌న్యూస్:**ప్రజల సంక్షేమం,అభివృద్ధే మొదటి ప్రాధాన్యతగా ముఖ్యమంత్రి చంద్రబాబు,కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డుమెంబర్ జ్యోతుల నెహ్రూ అన్నారు.జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం లోజ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా విచ్చేసి సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలుపరిచిన హామీలు, సంక్షేమం, అభివృద్ధి గురించి వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూగత ప్రభుత్వ హయాంలో

- తరువాయి 2లో..

## వరద ప్రాంతాల్లో చింతూరు ఐటిడిఏపిఓ

# సుడిగాలి పర్యటన

**కూనవరం,మేజర్‌న్యూస్ :** వరద పెరుగుతున్న సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ చింతూరు వారు కూనవరం మరియు విఆర్‌పురం మండలంలోని వివిధ ఫ్లడ్ రిలీఫ్ సెంటర్స్, ప్రైమరీ హెల్త్ సెంటర్స్ మరియు కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ సందర్శించడం జరిగినది. మొదట ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారు కుటూరు ప్రైమరీ హెల్త్ సెంటర్ సందర్శించి అక్కడ ప్రస్తుతం ఉన్న మందులు వరుస క్రమంలో స్వయంగా చెక్ చేయటం జరిగినది.

అదేవిధంగా ఈ సంవత్సరం గోదావరి శబరి వరదలుకు డాక్టర్స్ అందరూ అందుబాటులో ఉంచాలనిడిప్యూటీ డిఎం&హెచ్‌వో పుల్లయ్యని ఆదేశించారు.రేగులపాడు, అభిచర్ల, లింగాపురం, కూటురూ, పేదర్కూరు మరియు చినర్కూరు,కొండరాజుపేట పంచాయితీల జనాభా కు వరద సమయంలో ఎంతో ఉపయోగపడుతుంది అని మరియు అదే విధంగా పిహెచ్‌సి కుటూరుకు జెనరేటర్‌ను త్వరలో ఏర్పాటు చేయటం



జరుగుతుంది అని చెప్పినారు. కుటూరు ఇంటెర్నెట్ సదుపాయం కల్పించడం ద్వారా అత్యవసర సమయంలో సమాచారం చేరవేయడానికి ఉపయోగపడుతుంది అని ప్రాజెక్టు అధికారి

- తరువాయి 2లో..

## ఎమ్మెల్యేని కలిసిన ఆలమూరు ఏఎంసీ చైర్మన్



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** నూతనంగా నియామకం జరిగిన ఆలమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తపల్లి వెంకటలక్ష్మి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావుని రావులపాలెం క్యాంప్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిశారు. నియమకానికి సహకరించిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయనకు పూలబొకే ఇచ్చి శాలువతో సత్కరించారు. వారి పట్ల వారికున్న గౌరవాన్ని విధేయతను కనబరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యానందరావు ఏఎంసీ చైర్మన్ మరియు కమిటీని అభినందించారు.బాధ్యతతో సేవలు అందించాలని కోరారు. ఆలమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి జనసేనకు కేటాయించి చైర్మన్‌గా కొత్తపల్లి వెంకటలక్ష్మి,వైస్ చైర్మన్‌గా టిడిపికి చెందిన కేత రాంబాబును ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సిఫార్సు మేరకు ప్రభుత్వం నియమించిన విషయం విధితమే.

# నేత్రానందంగా... వెంకన్న దర్శనం





## – భక్తజనంతో పోటెత్తిన వాడపల్లి వెంకన్న ఆలయం

ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : చందన స్వరూపుడు కొలువైవున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామి దివ్య క్షేత్రం శనివారం వేలాదిమంది భక్తజనంతో పోటెత్తింది. దీంతో ఆలయపరిసరాలన్నీ గోవింద నామస్మరణతో ప్రతిధ్వనిం చాయి. భక్తులు మాడవీధుల్లో ఏడు ప్రదక్షిణాలు చేసి స్వామివారిని దర్శించి పులకించారు. తెల్లవారుజామున నాలుగు గంటలకు ప్రారంభమైన దర్శనాలు రాత్రి 9 గంటల వరకు ఏకధాటిగా కొనసాగాయి. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ పరిసరాలన్నీ జనసంద్రంగా మారాయి. ఒకానొక సమయంలో లొల్ల కొత్త వంతెన నుండి వజ్రకూడలి వరకు కిలోమీటర్ మేర ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో భక్తులు నానా ఇబ్బందులు పడ్డారు. కిలోమీటర్ల దూరం నడిచి వచ్చి స్వామివారిని దర్శించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. విషయం తెలుసుకున్న పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రించారు. 60 వేల మంది స్వామివారిని దర్శించుకోగా 20 వేల మంది భక్తులు అన్న ప్రసాదాలు స్వీకరించినట్లు అంచనా. భక్తులను చేరవేయడానికి ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి ఆర్టీసీ 96 సర్వీసులు నడిపింది. శనివారం స్వామివారి ఆదాయం రూ.68 లక్షల పైబడి సమకూరింది. ఈ సందర్భంగా ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు మాట్లాడుతూ భక్తులకు ఇబ్బందులు లేకుండా మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. అన్నదానశాల నిర్మాణ పనులు 50 శాతం పూర్తయ్యాయన్నారు. పార్కింగ్ అభివృద్ధికి టెండర్లు పిలవనున్నట్లు చెప్పారు. ఆయా పనులు పూర్తయితే చాలా సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. ఇందుకోసం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శ్రమిస్తూమమ్మల్ని ప్రోత్సహిస్తున్నారన్నారు.

# వైభవంగా వెంకన్న కళ్యాణం



ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : మండల కేంద్రం ఆత్రేయపురంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం శ్రవణా నక్షత్రం సందర్భంగా స్వామివారి మాస కళ్యాణం వైభవంగా జరిగింది. ఈసందర్భంగా అర్చకులు నీరాజనం మంత్రపుష్పం సమర్పిం చారు. అనంతరం కళ్యాణ క్రతువును శాస్త్రోక్తంగా నిర్వహించారు. వారికి దేవస్థానం మేనేజర్ గోరింట వినయ్ కుమార్ రాజు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూఆలయంలో ప్రతి శనివారం సుప్రభాత సేవఅలాగేతొలిహారతికార్యక్రమాన్నినిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ముఖ్యమంత్రికి ప్రజలే మా మొదటి ప్రాధాన్యత..

మొదటిపేజి తరువాయి

ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో గుర్తు చేశారు. వైసీపీ విధ్వం సానికి, కూటమి వికాసానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలుగుర్తిస్తు న్నారని వ్యాఖ్యానించారు. ప్రజల ఆశలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుందనిఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. కాట్రావులపల్లి గ్రామాన్ని 6 కోట్ల రూపాయలతో అన్ని రంగాల్లో అభివృద్ధి సంక్షేమ అందించడానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అహర్నిశలు పనిచేస్తున్నారని ముసిరెడ్డి నాగేశ్వరరావు తెలియజేశారు. ఈకార్యక్రమం లో ఎస్వీఎస్అప్పలరాజు, మారిశెట్టి భద్రం, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, ముసిరెడ్డి నాగేశ్వరరావు, సుంకర సీతారామయ్య, కంటే రామారావు, ఫిషర్మెంట్ సొసైటీ చైర్మన్ కాకరపల్లి కామేష్, వెన్న వీరబాబు, బిక్కిన బాబి, డమర్ సింగ్ మధు, రాయుడు శివప్రసాద్, పోలినాటి ధర్మానందకుమారి శాస్త్రి, చిన్నాల తాతబ్బాయి, కానేటి ప్రసాద్, లంక సత్తిరాజు, పప్పు గణేష్, సూరిమిల్లి సత్తిబాబు, కాట్రావులపల్లి ఎంఎన్ఆర్‌యూత్ అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# వాసవి మాతకు సారే అందించిన ఆర్యవైశ్యులు

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్** : తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్‌లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రం నందు వాసవి మాతకు 250 కేజీల తీపి పదార్థాలు వివిధ రకాల పళ్ళు,పూలు చీరలు అమ్మవారికి సారెగ సమర్పించారు. తాడేపల్లిగూడెం శ్రీ ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షుడు మారం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అధ్యక్షుడు కొర్లేపర రాము, కార్యదర్శి నున్నాసుందర్రావు, కోశాధికారి బోగవిల్లి రమేష్ ఆలయ కార్యదర్శులు ఆలపాటి చిన్న, ఆలపాటి సత్యనారాయణ లో ఏర్పాటు చేశారు. సుమారు 500 మంది మహిళలు భక్తులు పాల్గొని కార్యక్రమంలో పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. వనితా క్లబ్, ఆర్యవైశ్య మహిళా సంఘం, ప్రపంచ ఆర్యవైశ్య మహిళా సంఘం మహిళలు భక్తుడు పెద్ద సంఖ్యలో అమ్మవారికి పసుపు కుంకం గాజులు పండ్లు చీర రవికిల గుడ్డలతో అమ్మవారిని పూజించారు. గౌరవ అధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు ఏర్పాటు చేసిన అల్పాహార విందుతో భక్తులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పూర్వాధ్యక్షులు వబిలిశెట్టి నటరాజు, మండవల్లి చెన్నా నాగేంద్రరావు, నారాయణ రాంబాబు, ఆలపాటి అచ్యుతలక్ష్మి, నున్న నాగలక్ష్మి, కొండూరి కనకదుర్గ, చోప్పర్ల రుక్మిణి, శారదా రాణి,వాసవి క్లబ్ అధ్యక్షుడు పసుమర్తి అనిల్, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు, వాసవి క్లబ్ డైరెక్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా పర్యవేక్షించారు.

# చంద్రన్న పాలనలో పరవళ్లు తొక్కుతున్న అభివృద్ధి - సంక్షేమం

**– ఎమ్మెల్యే తనయుడు పితాని వెంకట్ సురేష్**

**పెనుమంట్ర,మేజర్‌న్యూస్** : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరవళ్లు తొక్కుతున్నాయని తెలుగుదేశం పార్టీ తెలుగు యువత నాయకులు ఎమ్మెల్యే తనయుడు పితాని వెంకట్ సురేష్ అన్నారు. శనివారం మార్టేరు,నెగ్గపూడి గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో వెంకట్ సురేష్ పర్యటించారు అన్నదాతను ఆదుకోవాలని ఉద్దేశంతో అన్నదాత సుఖీభవ సొమ్మును బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఎన్టీఆర్ కాలనీలకు రహదారులు నిర్మాణం చేపడతామని చెప్పారు. ప్రతి ఇంటికి కులాయి ని అందించేందుకు జల మిషన్ ద్వారా పైప్ లైన్‌లో నిర్మాణం జరుగుతుందన్నారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి కు వందనం అమలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని అన్నారు.

# మెరుగైన పాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి

మొదటిపేజి తరువాయి

తీసుకెళుతున్నారని, ప్రతిపేదకుటుంబానికి సంక్షేమపథకాలు అమలు చేయడం జరుగుతుందని,నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అంబటి సత్యనారాయణ చిన్న, బొచ్చా దాసు, కొల్లు కుమారి, కోలాఎల్లారావు,ఎం.ఎ.తాజీద్దీన్, బత్తున ఉమ, సామంతుల నాగేంద్ర ప్రసాద్,పొట్నూరివరప్రసాద్,లాలు,టిడిపి బాబులు, డోకుబుర్రరాజు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద ప్రాంతాల్లో చింతూరు ఐటిడిఏపిఓ సుడిగాలి పర్యటన

మొదటిపేజి తరువాయి

ఐటిడిఏ చింతూరు వారు పేర్కొన్నారు. ౹ాఎజ పరిసరాలను గమనించిన ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారు ఆసుపత్రి ఆవరణంలో పరిసరాలను వెంటనే శుభ్రం చేయాలని సదరు విలేజ్ రెవెన్యూ అధికారి వారిని ఆదేశించడం జరిగినది. కుటూరు గ్రామంలో ఉన్న +జజ గోడౌన్‌లో ముందస్తుగా బియ్యం స్టాక్ ఉంచి 5 పంచాయతీలకు వరద సమయంలో పంపిణీ చేయటం కోసం ఏర్పాటు చేయాలని పౌరసరఫరాల వారిని ఆదేశించడం అయినది. తదుపరి చినర్కూరు గ్రామం నందు ఉన్న ఒపెన్ ఏరియాలో ఉన్న ఫ్లడ్ రిలీఫ్ సెంటర్స్ ను సందర్శించడం జరిగినది అక్కడ ప్రజా ప్రతినిధులు తో మాట్లాడుతూ వారు అడిగిన అదనపు బోర్స్, సోలార్ లైట్లు, బియ్యం అడ్వాన్స్ స్టాక్ మరియు రోడ్లు వంటి వాటి గురించి చర్చించడం జరిగినది. తరువాత వెలుగు గోడౌన్ కోతులగుట్ట లో సందర్శించి అడ్వాన్స్ స్టాక్ పెట్టాలని పౌర సరఫరాల వారిని ఆదేశించడం జరిగినది. కోతులగుట్ట నందు ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ చింతూరు వారు సందర్శించి ఫ్లడ్ సమయంలో కావలసిన సదుపాయాలు గురించి ఆసుపత్రి సూపరిండెంట్ వారిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్స్ కొరత ఉన్నదని సూపరిండెంట్ వారు చెప్పగా అడ్డతీగల మరియు చింతూరు నుండి ఇద్దరు డాక్టర్లు ను నియమించడం జరుగుతుంది అని చెప్పినారు. పైడి గూడెం నందు రిజర్వ్ ఫారెస్ట్ ఒపెన్ ఫీల్డ్ ఏరియా లో ఫ్లడ్ రిలీఫ్ సెంటర్స్ పరిశీలించడం జరిగినది. ఈ ఫ్లడ్ రిలీఫ్ సెంటర్స్ నందు ఒక 800 నుండి 1000 కుటుంబాలు నివాసం ఉండవచ్చు అని, ఇక్కడ ఒకటి లేదా రెండు హ్యాండ్ బోర్స్ అవసరం ఉంది అని అసిస్టెంట్ ఇంజనీర్, =ఔ చెప్పినారు. ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారుల అనుమతితో బోర్స్ ఏర్పాటు చేయటం జరుగుతుంది అని చెప్పినారు. తహసీల్దార్, కూనవరం మండలం కార్యాలయంలో కంట్రీ బోట్స్ ఓనర్స్ తో ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారు సమావేశం అయి వారు వరద సమయంలో సమర్ధవంతంగా పని చేయటానికి వారికి కావలిసిన సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. విఆర్ పురం మండలంలోని రేఖపల్లి౹ాఎజ ను సందర్శించి స్టాకు తనిఖీ చేయటం జరిగినది. రేఖపల్లి లో ఏర్పాటు చేసుకున్న ఫ్లడ్ రిలీఫ్ సెంటర్స్ ను పరిశీలించి త్వరలో బరకలు ఇవ్వడం జరుగుతుంది అని ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారు చెప్పినారు. అక్కడే ఉన్న ఫీూఖీజ గోడౌన్ పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన తాత్కాలికంగా +× షీట్స్ ఏర్పాటు చేస్తాము అని పేర్కొన్నారు. తదుపరి అన్నవరం బ్రిడ్జి నందు ఈ సంవత్సరం బ్రిడ్జి కి ఇరు వైపుల రాడ్స్ తో పెద్ద పెద్ద రోప్స్ ఏర్పాటు చేస్తాము అని ఇది ఏర్పాటు చేయటం వలన వర్షపు నీరు బ్రిడ్జి మీద పారుతున్నపుడు జనం బ్రిడ్జి దాటటానికి వీలుగా ఉంటుందని పేర్కొన్నారు. పెద్ద మట్టపల్లి గ్రామం లో ఉన్న వైద్య ఉప కేంద్రం లో వరద ల సమయంలో తగినంత మందులు మరియు ఒక డాక్టర్‌ను ఉంచాలని డిప్యూటీ డిఎం&హెచ్‌వో పుల్లయ్యని ఆదేశించారు. ఈఉపకేంద్రంకు ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారు ఒక ఫ్రిడ్జ్ ను మంజూరు చేసినారు. ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారు కన్నాయిగూడం టూ చింతరేగుల పల్లి మరియు తుష్టివారిగూడెం టు ౹ాఎ గూడెం రోడ్ బ్లాక్ పాయింట్స్ స్వయంగా చూసి అక్కడ పోలీస్ డిపార్ట్మెంట్ వారిని పెట్టించడం జరిగినది. ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ చింతూరు వారు మాట్లాడుతూ వరద కు సంబంధించిన సమాచారం ఈ సంవత్సరం నుండి మీడియా మరియు ఇతర వాట్సప్ గ్రూపు లో అందించడం జరుగుతుంది అని చెప్పినారు. ఈ కార్యక్రమంలో అంబేద్కరు, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, రంపచోడవరం, బాల కృష్ణ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, ఏటపక, మురళి,ఈఈ ట్రైబల్ వెల్ఫేర్, చింతూరు,శ్రీనివాస్‌గారు, తహశీల్దార్,కూనవరం, సరస్వతి, తహసిల్దార్, విఆర్‌పురం, జగన్నాథం, ఎంపీడీవో, కూనవరం, ఇమ్మాన్యూలు, ఎంపీడీవో, విఆర్ పురం మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నేను చేసేది రాజకీయం కాదు.. ప్రజాసేవే..



– వైసిపి సీనియర్ నాయకులు కరుటూరి శ్రీను

జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేట నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకులు కరుటూరి శ్రీను గత కొన్ని సంవత్సరాలుగా ప్రజాసేవకే పరిమితమైన నన్ను కొంతమంది వ్యక్తులు బురద జల్లుతున్న విషయం ఇటీవల ప్రజలకు తెలిసిందేనని జగ్గంపేట నియోజకవర్గం అధ్యక్షుడు కరుటూరి శ్రీను విలేకరుల సమావేశంలో శనివారం మాట్లాడారు. పోలీస్ స్టేషన్, రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయాలు చుట్టూ తిరిగి బ్రోకర్ రాజకీయాలు చేయను అని ఆయన ఘంటాపదన్న తెలిపారు. చేస్తే ప్రజాసేవ.. లేదంటే నా వ్యక్తిగత పని తప్ప ఏ విషయంలోనూ తనను తప్పు పట్టవద్దని సంబంధిత వ్యక్తులకు సవాలు విసిరారు. గత కొన్నేళ్లుగా లైన్స్ క్లబ్ సంబంధిత ట్రస్టు అలాగే లోక్సత్తాలో నంబర్ గా పలు కార్యక్రమాల్లో ఎప్పటినుంచో పాల్గొని ప్రజాసేవకే అంకితమై ఉన్నానని ఆయన అన్నారు. జగ్గంపేట మండలం వైసిపి అధ్యక్షుడు రావుల గణేష్ రాజా మాట్లాడుతూ దెయ్యాలు వేదాలు వల్లించడం, అలాగే గులవింద పూస తన కింద ఉన్న నలుపును తెలుసుకోక పోవడం వాళ్ళ యొక్క ప్రవర్తనికే వదిలేస్తున్నామని ఆయన అన్నారు. మమ్ములను విమర్శించే వ్యక్తికి ధీటుగా సమాధానం ఇస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. గత కోడిపందాల విషయంలో ఎన్ని లక్షలు వెనకేసుకున్నారు... అలాగే మరలా వచ్చే కోడిపందాలకు ఇప్పటినుంచే సొమ్ము కాజేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టిన విషయం తమకు తెలుసు అని అన్నారు. పుట్టిన గ్రామంతో పాటు చుట్టుపట్ట గ్రామాల్లో ప్రతి ఇంటి నిర్మాణానికి వారి యొక్క ట్రాక్టర్లు ఇసుక తోలు విధానాలు అందరికీ తెలుసునని ఆయన అన్నారు. ఎంత జరుగుతున్న విలేకరుల సమావేశంలో సంబంధం లేని విషయాలు మాట్లాడటం పద్ధతి కాదన్నారు నేను నా గ్రామంలో నాకు వీలైనంతవరకు 108 లాగా సేవ చేస్తానని నా గురించి నువ్వు మాట్లాడడానికి సరిపోవని, నా తాత, తండ్రి, నేను మా శ్రమ తోనే అభివృద్ధిలోకి వచ్చామని మేము ఏ రకమైన దందాలు చేయలేదని, ఇకనైనా అవాకులు,చవాకులు తగ్గించుకోమని, మీ నాయకులకు చెడ్డ పేరు తీసుకురావద్దని, నీ మీద మీ టిడిపి నాయకులలోనే వ్యతిరేకత ఉందని వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రామకుర్తి శ్రీరామచంద్రమూర్తి, జగ్గంపేట టౌన్ అధ్యక్షులు కాపవరపు ప్రసాద్, జిల్లా కార్యదర్శి వరుపులు సూరిబాబు, నియోజకవర్గ శ్రామిక విభాగం అధ్యక్షుడు గుర్రం మహాలక్ష్మి, కిర్లంపూడి మండలం యువత అధ్యక్షుడు నకిరెడ్డి సుధాకర్, జగ్గంపేట మండల ఉపాధ్యక్షుడు భూమాద గణపతి, జగ్గంపేట మండలం సెక్రెటరీ సప్ప రఘునాథ్, నియోజకవర్గ సోషల్ మీడియా వైస్ కన్వీనర్ జల్లి ప్రవీణ్ కుమార్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి భాను ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి




–సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు

పిఠాపురం, మేజర్ న్యూస్ : ఈనెల 16, 17 తేదీలలో సామర్లకోట లో జరిగే సిపిఐ జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు పిలుపునిచ్చారు. పిఠాపురం పట్టణంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఐ మహాసభలను ప్రజలు జయప్రదం చేయాలన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో నీరు అందక నారుమడులు వేయలేని పరిస్థితిలో రైతాంగం ఉందని, పిఠాపురం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ స్థానిక అధికారులతో తక్షణ సమావేశం ఏర్పాటు చేసి రైతులకు నీరు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. రైతు బాగుంటేనే దేశం మన ప్రాంతం బాగుంటుందని, అలాంటి రైతు సకాలంలో నీరు అందక మానసిక క్షోభలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కే. బోడకొండ, పట్టణ కార్యదర్శి శాకా రామకృష్ణ, నియోజకవర్గ కార్యదర్శి కేశవరపు అప్పలరాజు, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. భవాని, ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ మడగల రమణ, అర్జున్ రావు, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ఎస్. సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు దారి దోపిడీ దొంగలు అరెస్ట్



–రూ. 16000/- నగదు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం

-పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్

పిఠాపురం, మేజర్ న్యూస్ : ఒక వ్యక్తిని బెదిరించి దారి దోపిడీ చేసిన కేసులో ఇద్దరు దారి దోపిడీ దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 16000/- నగదు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. శంఖవరం గ్రామానికి చెందిన వాతాడ దిలీప్ అను వ్యక్తి ఈనెల 5వ తారీఖున పిఠాపురం ఉప్పాడ సెంటర్లో రాత్రి పది గంటల సమయంలో శంఖవరం వెళ్లేందుకు వాహనం కోసం ఎదురు చూస్తూ ఉండగా... పిఠాపురం పట్టణం కొత్తపేట కాలనీకి చెందిన ఆనంద్ భూపతి శ్రీనివాస్ అలియాస్ శ్రీను మరియు జార్జి వీధికి చెందిన బర్ల నరేష్ అను ఇద్దరు వ్యక్తులు వాహనం కోసం ఎదురుచూస్తున్న వాతాడ దిలీప్ కు మాయమాటలు చెప్పి వై జంక్షన్ వద్ద గల టీ టైం ప్రక్కన తుప్పల్లోకి తీసుకొని వెళ్లి కత్తితో బెదిరించి, అతను వద్ద నుండి రూ. 29,400/- నగదు బలవంతంగా తీసుకుని పారిపోయారన్నారు. బాధితుని ఫిర్యాదు పై పిఠాపురం పట్టణ పోలీస్ స్టేషన్ నందు 9వ తేదీన పట్టణ ఎస్సై వి. మణికుమార్ కేసు నమోదు చేయడమైనదన్నారు. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ వారి సూచనలతో... ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి, ఆధునిక పరిజ్ఞానం మరియు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ముద్దాయిలను గుర్తించి వై -జంక్షన్ దగ్గరలో ఇద్దరు ముద్దాయిలను 11వ తేదీన అరెస్టు చేసి, రిమాండ్ రిపోర్ట్ తో పిఠాపురం జెఎఫ్ సి ఎం. కోర్టు నందు హాజరుపరుస్తున్నామన్నారు.

# ఆర్టీసీ బస్సు బైకు ఢీకొన్న సంఘటనలో ముగ్గురు యువకులకు తీవ్రగాయాలు






రాజవొమ్మంగి,మేజర్న్యూస్ : మండలంలోని వట్టి గడ్డ ఎన్ హెచ్ 5 16 జాతీయ రహదారి లో శనివారం ఉదయం ఆర్టీసీ బస్సుని బైకు ఢీ కొన్న సంఘటనలో ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. పాడేరు డిపోకు చెందిన ఏపీఎస్ఆర్టీసీ బస్సు రంపచోడవరం నుండి పాడేరు వెళుతుండగా మోటార్ బైక్ పై ముగ్గురు యువకులు వేగంగా వచ్చి బస్సుని ఢీకొనడంతో దాకరాయి గ్రామానికి చెందిన ఎం అచ్చి బాబు, పాంగి సూరిబాబు, కొర్ర లోవరాజు లలో ఇరువురికి కాళ్లు ఫ్యాక్చర్ కాగా ఒకరికి గాయా లయ్యాయి. బాధితులకు రాజవొమ్మంగి పి హెచ్ సి లో ప్రథమ చికిత్స చేసి నర్సీపట్నం రిఫరల్ చేశారు.

# ముద్రగడ నివాసంలో బాబు షూరిటి మోసం గ్యారంటీ విస్తృత స్థాయి సమావేశం



కిర్లంపూడి, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా బాబు షూరిటీ మోసం గ్యారంటీ విస్తృత స్థాయి సమావేశం ముద్రగడ పద్మ నాభం రెడ్డి కిర్లంపూడి తమ నివాసంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ కాకినాడ జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రివర్యులు దాడిశెట్టి రాజా మాజీ హోంమంత్రి తానేటి వనిత మాజీ మంత్రివర్యులు మాజీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వము అని విమర్శించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే పేరుతో ప్రజలను మోసం చేసిన దొంగలని డిస్ప్లే స్క్రీన్ పై ఉన్నవారు ఐదు కోట్ల మంది ప్రజలను మోసం చేసిన దొంగలు అని కార్యకర్తలకు చూపిస్తూ విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ప్రజల్ని మోసం చేసిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని విమర్శించారు. రాజానగరంమాజీఎమ్మెల్యేజక్కంపూడిరాజా మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంపై సోషల్ మీడియాలో విమర్శలు చేస్తున్న రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి జన సైనికులకు మాస్ వార్నింగ్ అంటూ మీ తాటకి చప్పుళ్ళకి భయపడేది లేదని ఘాటుగా విమర్శలు చేశారు. 2024 ఎన్నికలో గెలిచిన తర్వాత సూపర్ సిక్స్ పేరు తో ప్రజలను మోసం చెయ్యడమే చంద్రబాబు పని అని విమర్శించారు. ఈకార్యక్రమానికి భారీసంఖ్యలోప్రత్తిపాడు నియోజక వర్గం నుండి వైయస్సార్సీపి కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## "పీఠికాపుర కళావేదిక"పై ఘంటసాల గానామృతం

-ఘంటసాల గీతాలు ఆలపించిన గాయకులు



పిఠాపురం, మేజర్ న్యూస్ : పీఠికాపురం కళావేదికపై ఘంటసాల గానామృత సంగీత విభావరి శ్రోతలను అలరించింది. ప్రముఖ గాయకులు మేడిశెట్టి శ్రీరాములు ( ఘంటసాల అవార్డు గ్రహీత), విత్తనాల మురళీకృష్ణ ఆలపించిన ఘంటసాల గానామృత గీతాలు ఆకట్టుకున్నాయి. సూర్యరాయ గ్రంథాలయ ఆవరణలో... (బాదం ఉదయ సూర్య ప్రకాష్, లక్ష్మీ కుమారి అండ్ సన్) ప్రాంగణం నందు పీఠికాపుర కళావేదికపై శనివారం సంగీత విభావరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన ఊరు మన బాధ్యత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు కొండేపూడి శంకర్రావు అన్నవరపు నగేష్ మరియు పుర ప్రముఖులు కళాభిమానులు పాల్గొన్నారు.

# ఆదిత్య మహిళ డిగ్రీ కళశాలలో "ప్రపంచ పేపర్ బ్యాగ్ దినోత్సవం"











**కాకినాడ, మేజర్ న్యూస్** : స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ పేపర్ బ్యాగ్ దినోత్సవం జూలై 12న జరుపుకోవటం జరిగింది. ఇది పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ సంచులకు బదులుగా పేపర్ బ్యాగులను ఉపయోగించడం ప్రాముఖ్యతను తెలియజేసేరోజు. ఆ సంధర్బంగా మహిళా డిగ్రీ కళశాల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు స్వయంగా తయారుచేసిన పేపర్ కవర్లను స్ధానిక అయోధ్యనగర్‌లో గల మెడికల్ షాపులు, కిరాణా షాపులలో పంపిణీ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలియజేశారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆదిత్య డిగ్రీ & పి.జి కళాశాల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.ఎల్ నాయుడు మాట్లాడుతూ "సుస్థిరాభివృద్ధి లక్ష్యలను సాదించడంలో భాగంగా ప్లాస్టిక్ కవర్లకు బదులు, కాగితపు సంచులను వినియోగించడం ప్రకృతి పరిరక్షణలో భాగంగా మీ వంతు బాధ్యతను నేరవేర్చండి అని ఆయన తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ పునరుత్పాదక పదార్ధలతో తయారయ్యేవే పేపర్ బ్యాగులు ఎంత మందంగా ఉన్నా ఇవి భూమిలో కరిగిపోగలవు. భూమికి మేలు జరిగే పేపర్ బ్యాగులను మనం విరివిగా వాడాలి. తమ విద్యార్ధినులకు విద్యాబుద్ధులనే కాకుండా కళలలోను ప్రోత్సహించి తమ ప్రతిభను పదునుపెట్టడం కూడా కళాశాల ఉద్ధేశ్యం అని అన్నారు. ఆదిత్య విద్యాసంస్థలసెక్రటరీ డా॥ సుగుణరెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు, బ్యాగులు వాడటం వలన పర్యవరణానికి చాలా హానికరం, మూగజీవులు తమ ఆకలి తీర్చుకొనేందుకు మూటగట్టిన ప్లాస్టిక్ సంచులను తినడం వల్ల వాటి జీర్ణకోశం చెడిపోయి మరణిస్తున్నాయి అని తెలిపారు. రోజుకు ఒక కార్యక్రమంతో సేవలను అందిస్తున్న కళాశాల ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి.నాగశ్రీకాంత్, ఎన్.ఎస్.ఎస్. ప్రొగ్రాం ఆఫీసర్స్ పి.సురేఖ దేవి, ఎమ్.శ్రీనువాసురావు, కె.నవ్య, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు మరియు అధిక సంఖ్యలో విద్యార్ధినులు పాల్గొన్నారు.

# ఆదివాసీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర విస్తృత సమావేశం



**రంపచోడవరం, మేజర్ న్యూస్** : ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విస్తృత సమావేశం రంపచోడవరం యూటీఎప్ హోంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఏ ఎస్ ఆర్ జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారం చేసారు. ఏఎస్ఆర్ జిల్లా కమిటీ ఎన్నిక అనంతరం రంపచోడవరంలో మొదటిసారి ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ – ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విస్తృత సమావేశం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టాపూలి శ్రీనివాస్ పడాల్ నేత్రుత్వంలో, జిల్లా ప్రధాన కార్యదర్శి కంగాల శ్రీనివాస్ అధ్యక్షతన రంపచోడవరం, యుటిఎఫ్ హౌస్‌లో జరిగింది. ఈ సందర్బంగా జిల్లా కమిటీలో ఎన్నికైన అధ్యక్షులు జి. సోంబాబు, అసోసియేట్ ప్రెసిడెంట్, కె.మల్లేశ్వరావు, జనరల్ సెక్రెటరీ కంగాల శ్రీను, మహిళా ప్రెసిడెంట్ కనకదుర్గ, వైస్ ప్రెసిడెంట్ కె.లక్ష్మీ వరప్రసాద్, ఆర్గనైజర్లు కుంజాం బాపిరాజు దొర, చిచ్చడి శేషారావ్, సెక్రెటరీ పి.సురేష్ కుమార్, సహాయ కోశాధికారులు పొడియం పండుదొర, జాయింట్ సెక్రెటరీ కారం వెంకటరమణ, ఈగ్జిక్యుటివ్ మెంబెర్ సి.హెచ్. శివకుమార్ మొదలగు బాద్యులకు రాష్ట్ర కమిటీ జనరల్ సెక్రెటరీ కారం దారయ్య, ఆర్గనైజర్ సోమిలి సింహాచలం ఒప్పొయింట్మెంట్ ఆర్డర్లు అందజేశారు. అనంతరం బాద్యులతో ప్రమాణ స్వీకార చేయించారు. ఈ సందర్బంగా సెంట్రల్ ఆర్గనైజర్ మడివి నెహ్రూ మాట్లాడుతూ ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయస్థాయిలో ఆదివాసి ఐక్యతకు, ఐక్య ఉద్యమాలకు గొప్ప వేదికగా జాతీయ స్థాయిలో నిర్మాణమై మన ముందుకొచ్చింది. అందరం ప్రాంతాలకి, సంఘాలకి, శాఖలకి అతీతంగా ఉమ్మడిగా నిర్మించుకుంటున్న సంఘం. అన్ని శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, కర్శకులు అందరూ ఈ సంఘంలో సభ్యులుగా, ప్రతినిధులుగా జాయిన్ అయ్యి బలోపేతం చేసి, హక్కుల సాధనకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి ఎఎస్ఆర్ జిల్లా ఛైర్మెన్ రామారావు దొర మాట్లాడుతూ ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు ఐక్యమౌతు జాతిని ఏకం చేయడం, ఐక్య ఉద్యమాలకు అండగా నిలబడడం మొదటి తరం విద్యావంతులుగా, ఉద్యోగులుగా మన భాద్యత. దానికి అనుగుణంగా ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ అడుగులు వేయడం బాద్యులు ముందుకు వెళ్లడం మంచి పరిణామం. హక్కుల సాధనలో ఉద్యోగులు నైతికంగా ఆర్ధికంగా హక్కుల ఉద్యమాలకు పూర్తి స్థాయిలో శాశ్వతంగా అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. అనంతరం భవిష్యత్ కార్యాచరణ తీర్మానలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ టీచర్స్ యూనియన్ స్టేట్ ఛైర్మెన్ కారం రంగారావు, ఎఐఎఇఎఫ్ స్టేట్ ఆర్గనైజర్ తుష్టి జోగారావ్, ఏపీఏజెఏసీ వైస్ ప్రెసిడెంట్ తెల్లం శేఖర్ దొర, జోడి నాగేశ్వర్రావు, మొట్ల కృష్ణారెడ్డి, బి.మంగాయమ్మ, సారపు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీం విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి



**– ఏపీ ఆదివాసి జేఏసీ డిమాండ్**

**రంపచోడవరం, మేజర్ న్యూస్** : ఆదివాసి పోరాట యోధుడు కొమరం భీమ్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్,జిల్లా అధ్యక్షులు రామారావు దొర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏపీ ఆదివాసి జేఏసీ జిల్లా అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం,కూనవరం మండలం,కోతులు గుట్ట గ్రామంలో సచివాలయం ఎదురుగా ఉన్న ఆదివాసీల ఆరాధ్య దైవం ఆదివాసిల పోరాట యోధుడు కొమరం భీమ్ విగ్రహాన్ని ఈనెల 9వ తేదీ బుధవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడం మరియు అదే రోజు జగ్గవరం క్రాస్ రోడ్డు ఆదర్శ స్థూపం వద్దన్న జెండా కర్రను పీకి వంద మీటర్ల దూరంలో పారేయటం జరిగింది. ఆదివాసి సమాజంలో ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్న అసాంఘిక శక్తులను వెంటనే ప్రభుత్వం పట్టుకొని కఠినమైన శిక్షలు విధించాలన్నారు. ఆదివాసుల ఆత్మగౌరవాన్ని కించపరిచే దుష్టశక్తులను కంట్రోల్ చేయకపోతే భవిష్యత్తులో క్యూట్ ఏజెన్సీ ఉద్యమం తప్పదని హెచ్చరించారు. యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం తక్షణమే స్పందించి అసాంఘిక దుష్టశక్తులను పట్టుకుని కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు.

# వీరబాబు రాజు సేవలు అభినందనీయం



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్** : సమాజ అభివృద్ధికి ల్యాండ్ లార్డ్ ముదునూరి వీరబాబు రాజు అందిస్తున్న సేవలు అభినందనీయమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణంరాజు అన్నారు. వీరబాబు రాజు ఉచ్చిలి గ్రామంలో కొన్ని మంచి పనులు చేయాలని భావించారు. శనివారం అనారోగ్యంతో బాధపడుతున్న కొల్లి అశోక్‌కు రూ.50 వేలు అదేవిధంగా గ్రామంలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం మరో రూ.50 వేలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇదేవిధంగా గ్రామానికి చెందిన యువత ముందుకు వచ్చి సమాజ సేవకు తోడ్పాటు అందిస్తే మంచి గుర్తింపు లభిస్తుందన్నారు.

భవిష్యత్తులో కూడా వివిధ అభివృద్ధి పనులు చేయాలని భావించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో వద్దిపర్రు సర్పంచ్ జుజ్జవరపు శ్యామల హరిబాబు, గ్రామ టిడిపి అధ్యక్షుడు ముదునూరి నరేంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహిని కేశవస్వామి ఆలయ అభివృద్ధికి రూ.50 వేలు విరాళం



**ఆత్రేయపురం ,మేజర్ న్యూస్** : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవస్వామి ఆలయ అభివృద్ధి పనులకు శని వారం హైదరాబాద్‌కు చెందిన కొడుకుల నరసింహారావు శర్మ, శశిరేఖ దంపతులు రూ.50 వేలు విరాళంగా ఆన్‌లైన్ ద్వారా అందించారు. దాతలకు స్వామివారి చిత్రపటం ప్రసాదం కొరియర్ ద్వారా పంపినట్లు ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి తెలిపారు.

# సేవలో సత్తా చాటిన విజన్ మహిళా సభ్యులు




**కాకినాడ, మేజర్ న్యూస్** : మహిళలు చేస్తున్న సేవ కార్యక్రమాలు సమాజానికే గర్వకారణమే కాక పలువురికి మార్గదర్శకంగా పిలుస్తున్నారు. సుమారు 150 సేవా కార్యక్రమాలు అద్భుతంగా నిర్వహించి మహిళల యొక్క సేవాభావాన్ని మరొకసారి చాటారు. కాకినాడ లయన్స్ విజన్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రతిష్ఠాపన ఉత్సవం స్థానిక చల్లా ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఇన్‌స్టలేషన్ ఆఫీసర్గా డాక్టర్ బాదం బాలకృష్ణ పాల్గొన్నారు. లయన్స్ విజన్ అధ్యక్షురాలిగా నల్లమిల్లి శ్రీదేవి రెడ్డి, కార్యదర్శిగా బులుసు శ్రీవాణి, కోశాధికారిగా డాక్టర్ వి జయలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు.

నూతన అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన నల్లమిల్లి శ్రీదేవి రెడ్డి మాట్లాడుతూ గతంలో అధ్యక్షులు నిర్వహించిన ప్రాజెక్టులను కొనసాగిస్తూ సభ్యుల సహకారంతో పూర్వ అధ్యక్షుల మార్గదర్శకంలో మరిన్ని కార్యక్రమాలను చేపడతామని చెప్పారు. ప్రథమ ఉపాధ్యక్షులుగా రాజేశ్వరి అజ్జరపు, ద్వితీయ ఉపాధ్యక్షులుగా దేవి హర్షిత నేదునూరి, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ రామా సుందరి ముంజులూరి, మెంబర్షిప్ కమిటీ చైర్ పర్సన్‌గా లక్ష్మీ నాగిరెడ్డి, సర్వీస్ కమిటీ చైర్ పర్సన్‌గా రాజేశ్వరి ముత్తా, మార్కెటింగ్ కమిటీ చైర్ పర్సన్‌గా విజయలక్ష్మి చల్లా, డైరెక్టర్లుగా లక్ష్మీ ప్రసూన మండలిక, శంకరి తంగిరాల, వాణిశ్రీ వక్కలంక, రాజేశ్వరి తటవర్తి, మీనాక్షి ఉప్పులూరి ప్రభృతులు కూడా బాధ్యతలు స్వీకరించారు.క్లబ్ తక్షణ మాజీ ప్రెసిడెంట్ ప్రసూన మండలీక మాట్లాడుతూ తాను సంవత్సరకాలం పాటు అధ్యక్షురాలిగా కొనసాగిన సమయంలో గ్లోబల్ గ్లాసెస్ మరియు క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ అన్ని పూర్తి చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని అన్నారు. విజన్ క్లబ్ సేవా ప్రగతికి సహకరించిన సభ్యులకు మరియు సీనియర్ లయన్స్ మిత్రులకు లక్ష్మీ ప్రసూన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు.ముఖ్య అతిథిగా ఐపీడీజీ ఇ.వి.వి.ఈశ్వర్ కుమార్, కీనోట్ స్పీకర్‌గా జేఎన్టీయూ ఫార్మర్ ఇన్చార్జ్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.వి.ఎస్.జి. మురళీకృష్ణ, గౌరవ అతిథులుగా ప్రథమ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చిట్టిడ్డి శ్రీనివాస్, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పి.ఉమామహేశ్వరరావు, పిడిజి వేలూరి సూర్యనారాయణ, పిడిజి ముంజులూరి విశ్వేశ్వరరావు, ప్రత్యేక అతిథులుగా జోన్ చైర్ పర్సన్ మైలవరపు సత్యనారాయణ, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ ముంజులూరి రమాసుందరి, క్లబ్బు పూర్వ అధ్యక్షులు మండలీక ప్రసూన, నల్లమిల్లి సత్తిరెడ్డి, మండలీక వెంకటశాస్త్రి, చల్లా నిరంజన్, బులుసు కిషోర్ కుమార్, అడబాల రత్న ప్రసాద్ తోపాటు వివిధ క్లబ్‌లకు చెందిన సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మందేశ్వర ఆలయంలో సజ్జనార్ పూజలు



**కొత్తపేట, మేజర్ న్యూస్** : మండలంలోని మందపల్లి గ్రామంలో వేంచేసిన శ్రీ మందేశ్వర(శనేశ్వర) ఆలయానికి తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్, అదనపు డీజీపీ విశ్వనాథ్ చెన్నప్ప సజ్జనార్ సతీ సమేతంగా శనివారం విచ్చేశారు. ఆయనకు అర్చకులు,ఆలయ సిబ్బంది మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు జరిపి,స్వామి వారిని దర్శించి తైలాభిషేకం నిర్వహించారు. -పోటెత్తిన భక్తులు.. శ్రీ మందేశ్వర (శనేశ్వర)స్వామి వారి దేవస్థానంలో శనివారం సందర్భంగా భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుండి స్వామి వారికి ప్రాతఃకాల అర్చన నిర్వహించి,అనంతరం భక్తులచే తైలాభిషేకాలు, సర్వ దర్శనములు జరిపించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సహాయకమిషనర్,కార్య నిర్వహణాధికారి ధారపురెడ్డి సురేష్ బాబు ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు.తైలాభిషేకముల ద్వారా రూ.1,73,820 అలాగే అన్న ప్రసాదం విరాళాలుగా రూ.41,203 ఆదాయం వచ్చినట్లు ఆయన తెలియజేశారు.


# జిల్లాపరిషత్ హైస్కూల్లో ఆర్వో ప్లాంట్ ప్రారంభించిన ఓఎన్‌జిసి అసిస్టెంట్ మేనేజర్ సంతాన్ దాస్



-రాజమహేంద్రవరం ఓఎన్‌జిసి ఆర్థిక సహకారంతో 10 లక్షలతో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్**: రాజవొమ్మంగి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు రాజమహేంద్రవరం ఓఎన్‌జిసి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన రూ.10లక్షల ఆర్ఓ ప్లాంట్‌ను ఓఎన్‌జిసి అసిస్టెంట్ మేనేజర్ సంతాన్ దాస్ స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. బాలికల మంచినీటి కుళాయిలను జిజిఎం హ్యాండ్ హెచ్ ఆర్ ఆర్.ఎస్ రామారావు, బాలురు మంచినీటి కుళాయిలను జిఎం కొమ్ము సత్యనారాయణ గ్రామ సర్పంచ్ రమణి ప్రారంభించడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సంతానం దాస్, రామారావులు మాట్లాడుతూ రాజమహేంద్రవరం ఓ ఎన్ జి సి ఆర్థిక సాకారంతో ఇక్కడ ఒక ఆరో వో ప్లాంట్ రూ 10 లక్షల నిధులతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సెంట్రల్ గవర్నమెంట్ ప్రోగ్రామ్స్ అనుసరించి స్వచ్ఛత పక్వాడ కార్యక్రమం లో భాగంగా నిన్నరాజమహేంద్రవరంలో, ఓఎన్‌జిసి ఆపరేషన్ ఏరియాలో మండపేట, అంతర్వేది, కోనసీమ జిల్లాలో అలనే కృష్ణాజిల్లా ప్రాంతాల్లో స్వచ్ఛభారత్ మిషన్ క్రింద కార్యక్రమాలుచేయడం జరుగుతుంది అన్నారు. అక్కడ మండలంలోనీ గ్రామాల్లో పెద్ద సైజు ట్రస్ట్ బిల్స్ ఏవడం జరిగింది అన్నారు. కార్పొరేట్ సోషల్ భారత్ క్రింద ఓహెచ్ ఎస్ఆర్ ప్లాంట్స్ ఇచ్చామన్నారు. ఆర్వో ప్లాంట్స్ ముఖ్యంగా త్రాగునీటి అవసరాలు ఉన్నాయని వాటి మీద వన్ఆఫ్ ది పోకస్ ఏరియాస్‌లో సిఆర్ఎస్ ప్రోగ్రామ్ కింద నిధులు ఇవ్వటం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామాభివృద్ధికి విద్యాభివృద్ధికి అనేకమైన కార్యక్రమాలకు ఓఎన్‌జిసి ముందుకు రావడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో విద్యార్థులకు రక్షిత మంచినీరు ఇవ్వడానికి ఓఎన్‌జిసి చాలా గర్వించ దగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమానికి జనరల్ మేనేజర్ రూనా మజుందర్ ఫస్ట్ లేడీ ఎసెట్ సంజుక్త దాస్, హెచ్ఎంఆరిమిల్లి ఆదిలక్ష్మి , విద్యా కమిటీ చైర్మన్ ఎం.శ్రీనివాస రావు ,మండల విద్యాశాఖ అధికారి శ సూరయ్య రెడ్డి ,ఉపాధ్యాయులు టి బొజ్జయ్య, శివకృష్ణ, ఎం కొండబాబు, ఉదయ్, పాల్ బాబు,పత్రికా విలేఖరులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. గివింగ్ హేండ్స్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బి కిరణ్ బాబు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

## శ్రీ శృంగార వల్లభ స్వామిని దర్శించుకున్న భక్తులు



**పెద్దాపురంరూరల్, మేజర్‌న్యూస్** : పెద్దాపురం మండలంలో తొలి తిరుపతిగా ప్రసిద్ధి చెందిన శ్రీ శృంగారవల్లభ స్వామి దేవస్థానమునకుభక్తులు శ్రీస్వామి వారిని శనివారం సందర్భంగా వేలాది మంది భక్తులు దర్శించుకొనుట జరిగినది.

శ్రీ స్వామివారిని పుష్పాలతో అలంకరణ వైభవంగా చేయడమైనది. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 2,51,920/ మరియు అన్నదాన విరాళములు ద్వారా రూ85,129/ మరియు కేశ ఖండన ద్వారా రూ 6320/ తులాభారం ద్వారా రూ 400/,లడ్డు ప్రసాదం 30,135/ వెరశి రూ 3,73,904/ ఆదాయం సమకూరినద ని ఈవో వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయఅర్చకులు పెద్దింటి పురుషోత్తమా చార్యులు,పెద్దింటి నారాయణాచార్యులు మరియు గ్రామస్తులు సహకారంతో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయడమైనది.అని కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు.

## పెద్దాపురంలో వాహనాల తనిఖీలు



**పెద్దాపురం,మేజర్ న్యూస్** : పెద్దాపురం దర్గా సెంటర్‌లో శనివారం మధ్యాహ్నం ఎస్ఐ వి.మౌనిక వాహన తనిఖీ లు చేపట్టారు. హెల్మెట్ లేకుండా వాహనం నడుపుతున్న వారిపై, ర్యాష్ డ్రైవింగ్‌కు పాల్పడుతున్న వారిపై, లైసెన్స్ లేని వారిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. నిబంధనలు ఉల్లంఘించిన కొందరు ద్విచక్ర వాహనదారులకు జరిమానాలు విధించారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఆమె సూచించారు.

## అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు

**- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి**



**అనపర్తి,మేజర్‌న్యూస్** : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సర కాలం పూర్తవుతుందని, ఈ ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం వైపు అడుగులు వేస్తుందని, సుస్థిరమైన సుపరిపాలన అందించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సఫలమైందని, కూటమి ప్రభుత్వం పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లిరామకృష్ణారెడ్డిఅన్నారు. శనివారంమండలంలోని, పొలమూరు గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో అనపర్తిఎమ్మెల్యే నల్లమిల్లిరామకృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గ్రామంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనపర్తి నియోజకవర్గంలో జరిగినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు రూ. 160.3 కోట్ల రూపాయలు,రైల్వే శాఖ నుండి 292.10 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరుగుతుందని, అనపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు మొత్తంగా 452.4 కోట్ల రూపాయలు,సంక్షేమ కార్యక్రమాల ద్వారా 314 .02 కోట్ల రూపాయలు లబ్ది చేకూరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల ఎన్డీఏ నాయకులు, పొలమూరు గ్రామ ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు,తెలుగుమహిళలు,అధికారులు పాల్గొన్నారు.